క్లుప్తంగా

పైపులైన్‌కు మరమ్మతు



సాక్షి ఎఫెక్ట్..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని రామన్నగూడెం రోడ్డులో పగిలిపోయిన ప్రధాన పైపులైన్(గ్రిడ్)కు మిషన్ భగీరథ అధికారులు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. పైప్‌లైన్ పగిలిపోవడంతో 'నాలుగు రోజులుగా నీటి సరఫరా బంద్' అనే శీర్షికన 'సాక్షి'లో శుక్రవారం ప్రచురితమైంది. ఈ మేరకు డీఈఈ సంధ్య, ఏఈఈ రాంచరణ్‌లు స్పందించి ప్రధాన గ్రిడ్ పైపులైన్‌ను మరమ్మతులు చేయించారు. నీటి సరఫరా విషయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పైపులైన్ నిర్మాణంలో కొంత మేర ప్రణాళికంగా చేయకపోవడంతో లీకులు జరుగుతున్నాయని లీకులను మరమ్మతులు చేసి కాంక్రీట్ వేస్తామని అధికారులు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



కన్నాయిగూడెం: కన్నాయిగూడెం తహసీల్దార్‌గా ఎండీ.సలీమ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించాడు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ వీరాస్వామి బదిలీపై ఏటూరునాగారానికి వెళ్లగా, కలెక్టరేట్ కార్యాలయంలో విధలు నిర్వహిస్తున్న ఎండీ.సలీమ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు విధుల్లో చేరిన తహసీల్దార్‌ను మండల ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చెక్కు అందజేత



వాజేడు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సయ్యద్ సర్వర్ శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కును అందజేశాడు. మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు చిలుకమర్రి జ్యోతికి మంజూరైన చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, బుచ్చయ్య, రామకృష్ణారెడ్డి, రమణారావు, నిజాముద్దీన్, సంజీవరావు, రాంబాబు, బత్తుల శ్రీనువాసరావు ఉన్నారు.

పదోన్నతులు చేపట్టాలి

వెంకటాపురం(కె): ప్రభుత్వం తక్షణమే బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని ఎస్‌టీయూ మండల అధ్యక్షులు పండా రామారావు, కార్యదర్శి లాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్‌టీయూ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సకాలంలో చేపడితేనే విద్యా ప్రమాణాలు మెరుగు పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. గత 8 సంవత్సరాలుగా ప్రభుత్వం పదోన్నతులు చేపట్టక పోవటం వల్ల విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ఆరంభం నాటికి యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు.

5న విద్యుత్ వారోత్సవాలు

మొగుళ్లపల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5న భూపాలపల్లిలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో విద్యుత్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. మండలంలోని విద్యుత్ అధికారులు రైతులు, వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరై వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో విద్యుత్ ఏఈ అడ్డగట్ల ప్రమోద్, సబ్ ఇంజనీర్ హరీష్, ఫోర్ మెన్ యాదగిరి లైన్ మెన్లు రాజేందర్, శ్రీనివాస్, కొమురయ్య, రఘు, విద్యుత్ సిబ్బంది సంపత్ రావు,శ్రీనివాస్, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

రేపు 'సురక్షా దివస్'

కాటారం: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రేపు(ఆదివారం) సురక్షా దివాస్ నిర్వహించనున్నట్లు కాటారం సర్కిల్ సీఐ రంజిత్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివాస్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి చెల్పూర్ ఎక్స్ రోడ్డు వరకు పెట్రో, బ్లూ కోర్ట్ పోలీసుల ర్యాలీ, షీ టీం, డయల్ 100, సైబర్ క్రైం, క్లూస్ టీం, సీపీఆర్, యోగా తదితర విభాగాలపై పోలీసుల ఈవెంట్స్, ఇల్లందు గెస్ట్ హౌస్‌లో స్పీచ్ ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాన్ని, సమర్థవంతమైన సేవలను వివరించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సురక్షా దివాస్ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



ములుగు: జెండా ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య



ఎస్ఎస్ తాడ్వాయి: జెండా ఆవిష్కరిస్తున్న వ్యవసాయ అధికారి పొరిక జైసింగ్



ములుగు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



ఏటూరునాగారం: తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జెండా ఆవిష్కరించారు. పలు పార్టీల ఆధ్వర్యంలో వేర్వేరుగా సంబురాలు చేసుకున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



ములుగు: వేడుకల్లో జాగృతి జిల్లా అధ్యక్షుడు పోరిక రవీందర్



ములుగు: ఆవిర్భావ వేడుకల్లో ఎంపీపీ శ్రీదేవి సుధీర్



ములుగు: జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్



ఏటూరునాగారం: జెండాకు వందనం చేస్తున్న ఎఫ్‌డీఓ అనూజ్ అగర్వాల్



ములుగు: జెండా ఆవిష్కరిస్తున్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



మంగపేట: తహసీల్దార్ కార్యాలయంలో..



వెంకటాపురం(కె): తహసీల్దార్ కార్యాలయంలో..



మంగపేట: జెండా ఆవిష్కరిస్తున్న మండల స్పెషలాఫీసర్ తుల రవి



కన్నాయిగూడెం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సలీమ్



ఎస్ఎస్ తాడ్వాయి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



మేడారం పోలీస్ స్టేషన్‌లో..



మేడారంలోని ఆదివాసీ మ్యూజియంలో..



ఎస్ఎస్ తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



ఎస్ఎస్ తాడ్వాయి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



తిమ్మంపేటలో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



మంగపేటలో..



మంగపేట: ఎఫ్ఎస్‌సీఎస్ కార్యాలయం వద్ద..



వాజేడులో..



ఏటూరునాగారం: ఎంపీడీఓ కార్యాలయంలో



ఏటూరునాగారం: పీఏసీఎస్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



ఎస్ఎస్‌తాడ్వాయి: రైతు వేదికలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అప్పయ్య

ఎస్ఎస్‌తాడ్వాయి: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ, మండల స్పెషలాఫీసర్ అల్లెం అప్పయ్య అన్నారు. నేడు(శనివారం) రైతు వేదికల్లో నిర్వహించనున్న ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని నార్లాపూర్, తాడ్వాయిలోని రైతు వేదికలను సందర్శించారు. ఉత్సవాల ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని మూడు రైతు వేదికలలో ఉదయం 9 గంటలకు ర్యాలీ నిర్వహించి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం అల్లెం అప్పయ్య మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్‌తో రైతు వేదికల్లో నిర్వహించనున్న ఉత్సవాలపై సమావేశమై చర్చించారు.



ఏటూరునాగారంలో..

రైతు దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

ఏటూరునాగారం: రైతు దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లను వ్యవసాయ అధికారులు, మండల అధికారులు శుక్రవారం పరిశీలించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఏటూరునాగారం, శంకరాజుపల్లి రైతు వేదికల్లో నేడు(శనివారం) కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఏడీఏ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీధర్, ఎంపీడీఓ కుమార్, తహసీల్దార్ వీరస్వామి కలిసి రైతు వేదికలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్షించారు. రైతులకు, నాయకులు, ఇతర ప్రజలకు సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం సభ్యులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సర్పంచ్ సమ్మయ్య అన్నారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి 74 మందికి ఎయిడ్స్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సంపూర్ణ సురక్ష ఆరోగ్యకేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంటీసీలు నాగమణి, ఉమా దేవి, స్కీం సభ్యులు కిషన్, రాము పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

ఎస్ఎస్‌తాడ్వాయి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన నర్సాపూర్ ఎంపీటీసీ నాలిసుమలత రమేష్, నార్లాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప నాగేశ్వర్ రావు శుక్రవారం పార్టీలో చేరగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, తాడ్వాయి మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, యూత్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్‌హుస్సేన్, సర్పంచ్‌లు ఇర్ప సునీల్, నరిసింహస్వామి, జిల్లా నాయకుడు ఆరెం లచ్చు పటేల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వావిలాల రాంబాబు, మాజీ ఎంపీటీసీ యాప మోహన్‌రావు, నాయకులు గంట సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెంలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం రోజులు గడుస్తున్న కాంటాలు కాకాపోవడంతో రైతులు ఇబ్బందులు పుడుతున్నారని అన్నారు. మిల్లర్లు, కల్లాల నిర్వాహకులు కుమ్మక్కై ధాన్యం తరుగుత తీస్తున్నారని ఆరోపించారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోకుండా బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు సీతారాం నాయక్, కణతల నాగేందర్‌రావు, శ్రీకాంత్, సోమయ్య, పాలడుగు వెంకటక్రిష్ణ, శ్రీనివాస్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి సన్మానం

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన దారం వెంకటమ్మ వంద సంవత్సాలు పూర్తి చేసుకోవడంతో ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం ఆమెను కలిసి సన్మానించారు. వెంటమ్మ 100 సంవత్సరాలు బతకడం దేవుడిచ్చిన వరమని అన్నారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, సీతారాంనాయక్, నాగేందర్ రావు, వంగ రవి, భిక్షపతి తదితరులు ఉన్నారు.



చల్వాయిలో వెంకటమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

గీత కార్మికుడికి గాయాలు



చిట్యాల: తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని తిర్మలాపూర్‌లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కట్టగాని రవీందర్‌గౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో గమనించిన తోటి కార్మికులు పరకాలలోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా అతడికి కాలు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వేడుకున్నారు.